# ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆత్మీయ వైద్య సేవలు

వ్యాధి ముదిరిన కాన్సర్ కావొచ్చు. చివరి దశ గుండె జబ్బు లేదా కిడ్నీ వ్యాధి కావొచ్చు. వైద్యులు ఇంకా మేము చేయగలిగింది ఏమి లేదు అని చెప్పారు. ఎటూ మరణం తప్పదని తెలిసాక ఆసుపత్రిలో ఉంచడం అనవసరం అనిపిస్తుంది కుటుంబ సభ్యులకు. అప్పటికే బిల్లు తడిసి మోపెడై ఉంటుంది. ఇంకొన్ని రోజులు ఉంటే ఇంకొన్ని వేలు ఖర్చు. ఇంటికి తీసుకుపోవడమే తప్ప మార్గం కనిపించదు. ఇంటికి వెళ్ళాక సమస్యలు అనేకం. అద్దె ఇల్లు అయితే ఇంకా ఇబ్బంది. మంచానికి పరిమితమైన వ్యక్తి కి సపర్యలు చేయాలంటే చాల సహనం, సేవా భావం ఉండాలి. అంతే కాకుండా కొంత నైపుణ్యం మరియు విషయ పరిజ్ఞానం కూడా అవసరం. గాయాలకు కట్లు కట్టడం, ద్రవ రూపంలో ట్యూబ్ ద్వారా ఆహారం అందించడం వంటి ప్రక్రియలు అవసరం కావొచ్చు. ఆ అవకాశం, ఓపిక అందరికి ఉంటాయా, నిరుపేదలయితే సమస్యలు ఇంకా అధికం. తీవ్రమైన అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి సంరక్షణ అందించడం అనేక ఆర్థిక మరియు సామాజిక సమస్యలతో ముడిపడ్డ అంశం.

ఇటువంటి పరిస్థితులలో ఉన్న రోగులకు మరియు వారి కుటుంబాలకు సహాయం చేయడానికి ఏజ్ కేర్ ఫౌండేషన్ ప్రారంభించ బడింది. ఇది ఒక స్వచ్ఛంద సేవా సంస్థ, సంస్థ అందించే సేవలు అన్ని కూడా పూర్తిగా ఉచితం. అవసరమైన మందులు కూడా అందించడం జరుగుతుంది.

ఇటువంటి తీవ్రమైన మరియు ప్రాణాంతకమైన వ్యాధి గ్రస్తులకు అందించే సేవలను "పాలియేటివ్ కేర్" గా వ్యవహరిస్తారు. వ్యాధి వలన అంతే కాకుండా వ్యాధిని చికిత్స చేయడానికి ఉపయోగించే మందులు మరియు రేడియో థిరపి వల్ల రోగికి అనేకమైన సమస్యలు కలిగే అవకాశం ఉంది. అవి నొప్పి, ఆయాసం, ఆకలి లేక పోవడం, ఆహారం మింగ లేక పోవడం, వికారం, వాంతులు, విరోచనాలు మల బద్దకం, నిద్ర లేక పోవడం వంటివి. "పాలియేటివ్ కేర్" ముఖ్యమైన ఉద్దేశం ఇటువంటి సమస్యలను పరిష్కరించి రోగిని సాధ్యమైనంత సుఖంగా, సౌకర్యంగా ఉంచడం.

ఈ సేవలను సాధ్యమైనంత కాలం రోగి ఇంటి వద్ద అందించడానికి ప్రయత్నం జరుగుతుంది. దీనికి కుటుంబ సభ్యుల సహకారం అత్యవసరం. ఏ సమయంలో అయిన రోగి ఆరోగ్యపరిస్థితి విషమిస్తే, అవసరమైన ప్రత్యేకమైన వైద్య సేవలు అందించడానికి "హాస్పిస్" అందుబాటులో ఉంటుంది. ఈ సేవలు జిల్లా పరిషత్ వద్ద ఉన్న అమెరికన్ హాస్పిటల్ (St. జోసెఫ్ హాస్పిటల్) ప్రాంగణంలో ఉన్న హాస్పిస్‌లో లభిస్తాయి. ఈ హాస్పిస్ St. జోసెఫ్ హాస్పిటల్ మరియు ఏజ్ కేర్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.

ఈ సేవలు అందించే బృందంలో వైద్యులతో పాటు, సుశిక్షుతులైన నర్సులు, సంఘ సేవకులు, స్వచ్ఛంధ కార్యకర్తలు మొదలైన వారు ఉంటారు.

**సంప్రదించ వలసిన హెల్ప్ లైన్ ఫోన్ : 80083 12348**

**సంప్రదించ వలసిన చిరునామా :**

(1) హోమి బాబా కేన్సర్ హాస్పిటల్ & రిసెర్చ్ సెంటర్, అగనంపూడి

(2) St. జోసెఫ్ హాస్పిటల్, జిల్లా పరిషత్ జంక్షన్, మహారాణి పేట, విశాఖపట్నం

(3) ప్రేమ సమాజం, డాబాగార్డెన్స్, విశాఖపట్నం


## SNEHA SANDHYA AGE CARE FOUNDATION

**Regd. Charitable Trust**

**Regd. Office :** 9-41-31/1, Pithapuram Colony, Visakhapatnam - 530 003

**Help line:** 80083 12348, email : agecarefoundation@hotmail.com